అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
గురువారం 06 ఏప్రిల్ 2023

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన : సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీ ఇన్‌చార్జి డీజీఎం రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదన్నారు. కార్మికుల మారుపేర్లను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల కాంట్రాక్టు కార్మికులకు కూడా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు వెంటనే ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు 10వ తేదీలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ వివరాలు ఐదేండ్ల నుండి ఇవ్వడం లేదని, దీంతో కార్మికులంతా గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సీఎంపీఎఫ్ చిట్టీలు ఇవ్వాలన్నారు. 2022 సెప్టెంబర్‌లో 18 రోజులు సమ్మె చేసినప్పుడు యాజమాన్యం సమ్మె కాలంలో ఇచ్చిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, సీహెచ్‌పీ సేల్ పీకింగ్, బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్, స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు రాజన్న, శోభన్, మహేందర్, రవి, నాగరాజు, శ్యాం పాల్గొన్నారు.

ఆదిలాబాద్ డీపీఆర్ఓ భీంకుమార్ బదిలీ

- మహిళా ఉద్యోగుల ఫిర్యాదుపై చర్యలు
- విష్ణువర్ధన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన పౌరసంబంధాలశాఖ కమిషనర్

ఆదిలాబాద్‌టౌన్ : ఆదిలాబాద్ పౌరసంబంధాలశాఖ అధికారి భీంకుమార్ బదిలీ అయ్యారు. నారాయణపేట్ జిల్లా డీపీఆర్ఓగా బదిలీ చేస్తూ ఆ శాఖ కమిషనర్ అర్వింద్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులు తమను వేధింపులకు గురిచేస్తున్నారని ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు మహిళా ఉద్యోగులను కలెక్టరేట్‌లో ఆన్‌డ్యూటీ కింద నియమించారు. ఈ విషయం పలు పత్రికల్లో రావడంతో భీంకుమార్‌ను బదిలీ చేస్తూ ఆ శాఖ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. ఆదిలాబాద్‌లో అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్(ఏపీఆర్ఓ)గా పనిచేస్తున్న ఈ.విష్ణువర్ధన్‌కు ఆదిలాబాద్ డీపీఆర్ఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పోడు హక్కులు..దక్కేను ఎప్పుడు..?

- దరఖాస్తుల పరిశీలన..క్షేత్రస్థాయి సర్వే పూర్తి
- హక్కుపత్రాలు సిద్ధం..సర్కారు ఆదేశమే తరువాయి
- తిరస్కరణపై స్పష్టత కరువు..సాగుదారుల్లో ఆందోళన

ఏండ్లుగా సాగు చేసుకుంటున్నా పోడు భూమికి హక్కు పత్రం కోసం గిరిజనుల ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పినా ఎప్పటి వరకు కార్యరూపం దాల్చుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఏడాది క్రితమే దరఖాస్తులు చేసినా..భూముల పరిశీలన పూర్తయినా పట్టాల జారీలో మాత్రం ఆలస్యం జరుగుతుండటంతో సాగుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల ప్రభుత్వం వచ్చే నెలలో పోడు పట్టాలు జారీ చేస్తామని ప్రకటించడంతో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉమ్మడి జిల్లాలోనూ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసిన అధికారులు క్షేత్రస్థాయి సర్వే కూడా చేపట్టారు. ఇందులో అర్హులెందరు..అనర్హులెందో తేల్చి హక్కుపత్రాలు కూడా సిద్ధం చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. మరోపక్క దరఖాస్తులు చేసిన వారిలో కొన్ని తిరస్కరణకు గురైనట్లు తెలుస్తోంది. అధికారవర్గాల సమాచారం ప్రకారం 66వేల దరఖాస్తుల్లో 28వేల హక్కుపత్రాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే అడవుల జిల్లాగా పేరు. విశాలమైన ఈ జిల్లాలో అనేక మంది గిరిజన, గిరిజనేతరులు అనేక ఏండ్లుగా పోడు భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ వాటికి పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు దక్కడం లేదు. హక్కుపత్రాల కోసం అనేక ఏండ్లుగా పోరాటం సాగిస్తున్నారు. అర్హులైన సాగుదారులకు హక్కుపత్రాలు అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు. దిగొచ్చిన ప్రభుత్వం పోడు భూములకు హక్కుపత్రాలు అందిస్తామని ప్రకటించింది. మూడేండ్ల నుంచి రాష్ట్రంలో ఈ అంశం నానుతూనే ఉంది. ప్రభుత్వం ఏడాది క్రితం ఎఫ్ఆర్‌సీ(ఫారెస్ట్ రైట్స్ కమిటీ)లను ఏర్పాటుచేసి లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తుల ఆధారంగా భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. అనంతరం మండల, డివిజన్ స్థాయి కమిటీలు కూడా పరిశీలన చేపట్టి చివరకు జిల్లా స్థాయి కమిటీలకు అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులెవరు..అనర్హులెవరో తేల్చిన అధికారులు హక్కుపత్రాలు సిద్ధం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వీటిని జారీ చేస్తామని చెబుతున్నారు.

తిరస్కరణకు గురైనవి ఎన్ని..?

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన, గిరిజనేతరులు హక్కుపత్రాల కోసం 66,004 మంది దరఖాస్తులు చేశారు. వీటి పరిధిలో 2,24,127 ఎకరాలు ఉంటుంది. ఇందులో గిరిజనులు 33,885 దరఖాస్తులు అందజేయగా వీటి పరిధిలో 1,24,521 ఎకరాల భూమి ఉంది. గిరిజనేతరులు 32,119మంది దరఖాస్తులు అందజేయగా వీటి పరిధిలో 99,606 ఎకరాల భూమి కోసం



దరఖాస్తులు అందజేశారు. కానీ ఇందులో ఎందరికి హక్కుపత్రాలు అందజేస్తారో.. ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయో తెలియని పరిస్థితి ఉంది. కొన్ని నెలలుగా ఈ దరఖాస్తులపై స్తబ్దత నెలకొనడంతో అధికారులు సైతం ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలు, ఆదివాసీ గిరిజన, ప్రజా సంఘాలు సైతం ఈ పోడు భూముల వ్యవహారం తేల్చాలని అర్హులకు హక్కుపత్రాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం వచ్చే నెలలో హక్కుపత్రాలు జారీ చేస్తామని ప్రకటించడంతో సాగుదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇన్నాండ్లు పడిన బాధలు దూరం కానున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క అధికారవర్గాల సమాచారం ప్రకారం కేవలం 28వేల హక్కుపత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. మిగితా సాగుదారుల పరిస్థితి ఏంటనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పంపిణీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తేనే ఎందరికి హక్కుపత్రాలు జారీ చేస్తారు.. ఎందరివి తిరస్కరణకు గురయ్యాయో తెలిసే పరిస్థితి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వ ఆదేశాలు రాగానే పంపిణీ : వరుణ్‌రెడ్డి, ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ



జిల్లాలో లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పోడు హక్కుపత్రాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

'పేపర్ లీకేజ్ బాధ్యులను వదిలే ప్రసక్తి లేదు'

ఆసిఫాబాద్ : బిజెపి పనిగట్టుకుని వివిధ రకాల పేపర్లను లీకేజీ చేస్తూ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తోందని, లీకేజీ బాధ్యులను వదిలే ప్రసక్తి లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. జిల్లా కేంద్రంలో జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేపర్ లీకేజ్‌లకు కారణమైన రాజశేఖర్‌రెడ్డి బిజెపి కార్యకర్త అని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయాలని బిజెపి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో కూడా మరోసారి వారి తెలివి ఉపయోగించి బంధప్పను అడ్డం పెట్టుకొని పేపర్ లీకేజీ చేశారన్నారు. తాజాగా పాఠశాలలో దౌర్జన్యంగా ప్రవేశించిన బిజెపి కార్యకర్త ప్రశాంత్ పేపర్ ఫొటో తీసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో పాటు మరి కొంతమందికి వాట్సప్‌లో పంపించారన్నారు. పోలీస్ విద్యాశాఖ నిందితులపై చర్యలు తీసుకునే పనిలో పడ్డారని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. నిరుద్యోగులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి కోచింగ్ తీసుకుని పరీక్షలు రాశారని, అటువంటి వారి ఆశలపై బీజేపీ నాయకులు నీళ్లు చల్లే ప్రయత్నం చేశారని అన్నారు. కేంద్రం మెడలు వంచి నిధులు మంజూరు చేయించి అభివృద్ధితో ఓట్లు వేయించుకోవాల్సింది పోయి పేపర్ లీకేజీలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి వెకిలిచేష్టలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మతం ముసుగులో బిజెపి చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని గమనిస్తున్నామని, తగిన సమయంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జెడ్పిటీసి అరిగెల నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, నాయకులు జీవన్, సలాం, నిసార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

లక్షెట్టిపేట్ : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఐబీలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లి ఆ కుటుంబానికి భారంగా మారకూడదని సీఎం కేసీఆర్ ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు ద్వారా వేల కోట్ల రూపాయలు లబ్ధిదారులకు నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షల మందికి మేలు జరిగిందన్నారు. అంతేకాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మేలు జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో దేశానికి కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని జోస్యం చెప్పారు. 38 మంది లబ్దిదారులకు చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, బీ ఆర్ ఎస్ మండలధ్యక్షుడు చుంచు చిన్నయ్య, తహసీల్దార్ జోత్స్న,కౌన్సిలర్లు రాందేని వెంకటేష్, మెట్టు కళ్యాణి రాజు, శ్రీకాంత్, ఆర్ఐ సంజీవ్, సమ్మక్క, గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

సిర్పూర్(టీ) : రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా చలివేంద్రాన్ని పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినట్టు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ దీకొండ రమేష్, అదనపు ఎస్ఐ రాకేష్, ఉప సర్పంచ్ తోట మహేష్, వైస్ ఎంపీపీ ఈర్త సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో చలి వేంద్రాన్ని ఎస్ఐ వెంకటేశ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

కౌటాల : మంచినీరు తాగి దప్పిక తీర్చుకోవాలని సీఐ సాదిక్‌పాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎండ వేడికి దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చలి వేంద్రం ప్రారంభం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కవిత్వం దేశమంతా విస్తరించాలి

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

ఆదిలాబాద్ జిల్లా కవిత్వం దేశమంతా విస్తరించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం డిఎంఅండ్‌హెచ్ఓ సమావేశ మందిరంలో 'ఇప్పగాలి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఆదిలాబాద్ కవిత్వం ప్రత్యేకమైనదని, ఇక్కడి ఆదివాసీ గిరిజన జీవన విధానం, మైదాన ప్రాంత జీవితాలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కంటే ఎలా భిన్నంగా ఉంటాయో ఇక్కడి కవులు, రచయితల రచన శైలి అంతే ప్రత్యేకంగా ఉంటాయని తెలిపారు. ఇప్పగాలి పుస్తకం పేరులోనే ఆదిలాబాద్ ముద్ర కనబడుతోందని, దానిలో కవులు తమ కవితల్లో ఆదిలాబాద్ జీవన విధానాన్ని చక్కని వచన కవితల్లో రచించారని పేర్కొన్నారు. డాక్టర్ తొడసం చందు మాట్లాడుతూ ఇప్ప అనే పదమే మన జీవితానికి నిశాని అన్నారు. సంపాదకుడు డాక్టర్ ఉదారి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఆదివారం జరిగే ఐతారం ముచ్చట్లు ఎందరో మంచి కవులను తయారు చేసిందని పేర్కొన్నారు. ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ నరేందర్‌కు కవుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నవలా రచయిత వసంత్‌రావ్ దేశ్‌పాండే, కథా రచయిత



బి.మురళీధర్, మన్నె ఏలియా, బొల్లారపు బాబన్న, సామల రాజవర్ధన్, కమ్మల నర్సిములు, బాలసాని నారాయణగౌడ్, కురిమిల్లి లింగన్న, గడ్డం భీమ్‌రెడ్డి, నేరెళ్ల రంగాచారి, చిందం ఆశన్న, టి.చరణ్‌దాస్, యు.గంగన్న, అంపెల్లి లక్ష్మీనారాయణ, త్రివేణి, అరుణ బట్టువార్, బి.శైలజ, నిమ్మల ప్రశాంత్ పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

బొగ్గు గనుల ప్రయివేటీకరణకు తెరలేపింది మోడీ, కేసీఆరే

- బీజేపీ తెచ్చిన ఎంఎండీ బిల్లుకు బీఆర్ఎస్ ఎంపీల మద్దతు
- బీజేపీ, బీఆర్ఎస్ తెప్ప డైవర్షన్ పాలిటిక్స్
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ-జైపూర్

దేశంలోని 600 మైనింగ్‌లను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కోల్ ఇండియాగా ఏర్పాటు చేసి వాటిని జాతీయం చేస్తే మాయమాటలతో అధికారంలోకి వచ్చిన మోడీ, కేసీఆర్ బొగ్గు గనుల ప్రైవేటీకరణకు తెరలేపారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. పీపుల్స్ మార్చ్‌లో భాగంగా బుధవారం ఇందారం ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఓసీ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌ను ఓసీ ఉత్పత్తి వివరాలతో పాటు కార్మికులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారికి చెల్లిస్తున్న వేతనాలు తదితర విషయాలు అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా విధులు నిర్వర్తిస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఇందారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి సంస్థను కాపాడాలని సీఎం కేసీఆర్‌కు రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా బీఆర్ఎస్, బీజేపీ పాలకులు కుమ్మక్కయి బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే కుట్రకు తెరలేపారని మండిపడ్డారు. బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండీ బిల్లుకు బీఆర్ఎస్ ఎంపీలు 2015-16 సంవత్సరంలో సంపూర్ణ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ఆ బిల్లు ప్రభావం ఫలితంగానే బొగ్గు గనులు ప్రైవేటు వ్యక్తుల గుప్పిట్లోకి వెలుతున్నాయని వివరించారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఉద్యమ సమయంలో సింగరేణిలో ఓపెన్‌కాస్ట్ పేలుళ్ల ఉండవన్న కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసం ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను ఆంధ్ర బడా బాబుల కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలవులు కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్‌లో పని చేసే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలో పని చేసే ఉద్యోగులకు ఇచ్చే వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉందన్నారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగుల సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ తుంగలో తొక్కుతుందని మండిపడ్డారు. ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లు పూర్తిగా తొలగించే కుట్రకు పాలకులు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణికి ఇవ్వాల్సిన మైనింగ్‌ను అరబిందో కంపెనీకి అప్పగించడం దురదృష్టకరమన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ తెప్ప డైవర్షన్ పాలిటిక్స్

రాష్ట్ర ప్రజల సమస్యలు బయటకు రాకుండా, ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించిన వాస్తవ విషయాలను బయటకు రాకుండా బీజేపీ, బీఆర్ఎస్ తెప్ప డైవర్షన్ పాలిటిక్స్‌తో దోబుచులాడుతు ప్రజలను మోసం చేస్తున్నాయని విక్రమార్క మండిపడ్డారు. ప్రశ్నపత్రాల లీకేజీ నుండి ప్రజలను పక్కదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగానే అర్ధరాత్రి బండి సంజయ్‌ను అరెస్టు నాటకానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తెరలేపిందని విమ్మర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని హెచ్చరించారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్‌లో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. పదో తరగతి పరీక్షా ప్రశ్నాపత్రాల లీక్ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ముందస్తుగా స్థానిక బీజేపీ నేతలను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గోలెం వెంకటేష్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, నాయకులు ముత్తు అశోక్, మాచర్ల శ్రీనివాస్, అవునూరి చంద్రశేఖర్ ఉన్నారు.

ఆసిఫాబాద్ : బండి సంజయ్ అరెస్టను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు విశాల్ మాట్లాడుతూ పేపర్ లీకేజీపై ప్రశ్నించినందుకు పార్టీ అధ్యక్షున్ని అరెస్టు చేయడం దారుణమన్నారు. దిష్టిబొమ్మ దహనం చేసి రాస్తారోకో చేస్తున్న సందర్భంలో అటుగా వస్తున్న బీఆర్ఎస్ బైక్ ర్యాలీ అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

విద్యతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు
- ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

చరిత్రలో మహనీయులు చెప్పిన సూచనలు పాటిస్తూ విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని అప్పుడే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి వేడుకలకు జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్లు చాహత్ బాజేపాయి, రాజేశం, ఎస్పీ సురేష్ కుమార్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పతో కలిసి హాజరయ్యారు. ముందుగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, జగ్జీవన్ రాం నమ్మారని తెలిపారు. చేసే పనిపై శ్రద్ధ చూపాలని, అప్పుడే ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. కోవ లక్ష్మి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో వివక్షతలను ఎదుర్కొని దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్‌రాం అని తెలిపారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం దళిత పథకం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సజీవన్, ఆర్డీవో రాజేశ్వర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగ్గాగౌడ్, గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జెడ్పిటిసి నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, వివిధ సంఘాల నాయకులు రేగుంట కేశవ్, బాపు ఝాడే, అశోక్ మహల్కార్ పాల్గొన్నారు.

పలు చోట్ల జయంతి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బూరుగూడ గ్రామంలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి ఆయనకు నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిగా బొమ్మన ధర్మయ్య, సర్పంచ్ చౌదరి మాధవి, గ్రామ ఎంపీటీసీ కాల్వ రమేష్, ఉప సర్పంచ్ బుజాడ కుమార్, మాజీ ఎంపీటీసీ చౌదరి గోపాల్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు బొమ్మన గోపాల్, బొమ్మన శంకర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లహు కుమార్, బీసీ సంక్షేమ సంఘం రైతు జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, లోబడే మహేష్, వైభవ్ ఉమేష్, శంకర్, శ్రీను పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో సిబ్బంది వెంకటరమణ, అటెండర్ సలీం, పాఠకులు చారి, ఆశిష్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అన్ని తరాల వారికి స్ఫూర్తిదాయకమని తహసీల్దార్ రియాజ్ అలీ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ మోబిన్ పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

కౌటాల : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని తలోడి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సీఐ సాదిక్‌పాషా, ప్రజాప్రతినిధులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, ఎంఆర్‌పీఎస్ నాయకులు నక్క శంకర్, సత్యనారాయణ, భాస్కర్, విఠల్, అశోక్, కరుణాకర్, బానయ్య పాల్గొన్నారు.

రెబ్బెన : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శ మూర్తి బాబు జగ్జీవన్‌రామ్ అని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ కొనియాడారు. ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ వద్ద ఆయన 116వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభ్యులు గోగర్ల రాజేష్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మినేని శ్రీధర్, కుందారపు శంకరమ్మ, రాపర్తి అశోక్, బొంగు నర్సింగరావు, రామడుగుల శంకర్, వినోద్ జైస్వాల్, సంగం విలాస్ పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ బండె తుకారాం, బీఆర్ఎస్ నాయకులు దీపక్, ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు రవి, రొడ్డ శంకర్, విలాస్, బాపురావు, శివ పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వర్, కార్యదర్శి తుకారాం, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, జావిద్ అలీ, భీమన్న, సూర్ల శంకర్ పాల్గొన్నారు.

కెరమెరి : తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి వివేక్, మాజీ ఉప సర్పంచ్ ఇనూస్, వినేష్ పాల్గొన్నారు.

నస్పూర్ : జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నస్పూర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పట్టణ కార్యదర్శి మెరుగు పవన్‌కుమార్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గరిసే రామస్వామి, కౌన్సిలర్లు మర్రి రాజమౌళి, పుదారి కుమార్, అహ్మద్, చీడం మహేష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను బుధవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్‌సిల్క్ విజయబస్తీలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, టీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు జి ఆనంద్, పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కటకం మధూకర్, సంఘం నాయకులు, పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జయదేవ్ అబ్రహం, సంఘం నాయకులు ఆయన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రాం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంజయ్యతో పాటు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : జగ్జీవన్‌రామ్ ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొంద్ర బ్రాహ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క శంకర్, పిట్టల సత్యనారాయణ, నందిపేట రామయ్య, గోగుర్ల పోచయ్య, మండల అధ్యక్షుడు ఇప్ప మహేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకయ్య, సీనియర్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్, వేదికపై జడ్పీ చైర్‌పర్సన్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



కాగజ్‌నగర్‌లో..



నస్పూర్‌లో..

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రలో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో రెండు చోట్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10వ తేదీన ముధోల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనంకు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చూడాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలిద్, నాయకులు రవీందర్ రెడ్డి, పోతన్న యాదవ్, అరిఫొద్దిన్, శ్యాంరావ్, పోశెట్టి పాల్గొన్నారు.

ప్రశ్నపత్రం లికేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- ఉట్నూర్‌లో జవాబు పత్రాల మిస్సింగ్ పై సమగ్ర విచారణ జరపాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పదవ తరగతి ప్రశ్న పత్రం లికేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనుష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. లికేజిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేశారు. ఉట్నూర్‌లో జవాబు పత్రాల మిస్సింగ్‌పై సమగ్ర దర్యాప్తు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉద్దేశ పూర్వకంగా చేశారా లేక అధికారుల నిర్లక్ష్యమా.. అనేది తేల్చలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నియంత పాలనకు నిదర్శనం బండి సంజయ్ అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు అని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కరీంనగర్ తన నివాసంలో గృహ నిర్బంధం చేసి పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అధికార బలంతో అనైతిక చర్యలకు పాల్పడుతూ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీ పేర్కొన్నారు. టెన్త్ పేపర్‌తో సహా గ్రూప్ వన్, ఇంజనీరింగ్, ఇతర ఉద్యోగ పోటీ పరీక్షల పేపర్లు లీక్ చేస్తూ దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, ఉద్యోగాల భర్తీ రాష్ట్రంలో పరిహాసంగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌తో పాటు ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అనైతికంగా గృహనిర్బంధం చేయడాన్ని ఎంపీ సోయం బాపురావు తీవ్రంగా ఖండించారు.

తోషం కళాకారుడికి అవార్డు



నవతెలంగాణ-గుడిహత్నూర్

మండలంలోని తోషం గ్రామానికి చెందిన గుస్సాడి కళాకారుడు సెడ్మకీ గణేష్ కు ఉత్తర అమెరిక తెలుగు సమితి పురస్కారం దక్కింది. ఈ మేరకు మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ కళామందిరంలో ఆ సమితి సమన్వయకర్త శ్రీధర్ అప్పసాని, రాజశేఖర్ అల్లాడ, బాపు నూతి చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. అవార్డు రావడం ఆనందంగా ఉందని గణేష్‌తో పాటు గ్రామస్థులు పేర్కొన్నారు. సాంస్కృతిక కళలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

జిల్లాస్థాయి 'యువ సంవాద్'

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో మే 13 నుంచి జూన్ 13 వరకు జిల్లాస్థాయి 'యువ సంవాద్ ఇండియా 2047' అంశంపై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి సుశీల్ బడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ సంఘాలు, 250 మంది యువత పాల్గొంటారని తెలిపారు. ఔత్సాహికులు జిల్లా కేంద్రంలోని ఎన్వైకేఎస్ కార్యాలయంలో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ 9381731381 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గ్రామపంచాయితీ తరుపున చలివేంద్రాన్ని సర్పంచ్ వీరేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. వేసవి కాలం ఎండలు చాలా ఎక్కువవడంతో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రజలందరూ ఈ చలివేద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు సాయినాథ్ గ్రామపంచాయితీ సిబ్బంది కోడె నాగరాజు, మద్దికుంట సాయన్న పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



నవతెలంగాణ-సిరికొండ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలాజీ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల అశోక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల హిందీ ప్రశ్న పత్రం వాట్సప్ ద్వారా లీకేజీ చేయడం దారుణమన్నారు. బాధ్యత గల ఎంపీ పదవీలో ఉండి విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేయడం, పిల్లల తల్లిదండ్రులను మనోవేదనకు గురి చేయడం చాలా బాధాకరమని అన్నారు. హిందీ ప్రశ్నపత్రం లీకేజీ చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బియ్యాల మల్లేష్, గంగాధర్, మోబీన్, దత్తు, రవి, జాహుల్, రాములు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల కోసం బస్సు పాస్ మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

దివ్యాంగులకు ఈ నెల 6న గురువారం ఆదిలాబాద్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతనంగా దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ తీసుకున్నవారు, గతంలో తీసుకున్న గడువు అయిపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.50 రుసుము చెల్లించాలని, ఒక పాస్ పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్ తీసుకోరావాలన్నారు. ఆర్టీసీ 50 శాతం రాయితీతో కూడిన బస్సు పాస్ పొందవచ్చు అన్నారు.

బీజేపీ ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలు నశించాలి



నవతెలంగాణ-నిర్మల్

బీజేపీ ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలు నశించాలని, 4లేబర్ కొడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. సీఐటీయు, వ్యవసాయ కార్మిక, రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో డిల్లీలో భాగంగా రామ్ లీల మైదానంలో బహిరంగ సభ, ప్రదర్శనలో బుధవారం జిల్లా నుండి పాల్గొన్నారు. ఆర్కే 6 ప్రాంతంలో ఇంటి ఇంటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు దేశంలొని సంపదను ఆధాని, అంబానీలకు అమ్ముతుందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, కార్మికుల హక్కులను కాలేరాసే విధంగా తెచ్చిన 4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. దేశంలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న 72 రకాల స్కీములను ప్రైవేటికరణ చేసే దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలోని విద్య, వైద్యం, ఉపాధి, రంగాలను కార్పొరేట్ చేతుల్లో పెడుతోందని విమర్శించారు. దేశంలోనే పెట్టుబడుదారులు, కార్పొరేట్ల కోసం ఆదాని, అంబానీల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దీనికి నిదర్శనమే దేశంలొని ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటినీ చౌక ధరలకు అమ్ముడమన్నారు. విద్యుత్ సవరణ 2022 బిల్లును తీసుకొని రావడం, వ్యవసాయ కార్మికుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి తక్కువ నిధులు కేటాయించిందన్నారు. వ్యవసాయ కార్మికులకు, పని దినాలు తగ్గిస్తూ, కూలీ రేట్లు తగ్గిస్తూ, కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. కనీస మద్దతు ధర గ్యారెంట్ చట్టం చేయాలని, కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలని, నిత్య అవసర వస్తువులు 14 రకాలు సబ్సిడి ధరలను అందించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ తిరుపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేలి నర్సయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు శైలజ, విజయ, రజియా, స్వర్ణలత, తులసి, అనసూయ, శ్రీవేణి, పోశలింగు పాల్గొన్నారు.

విద్యార్థులు, నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావు హెచ్చరించారు. పోటీ పరీక్షలు, పదవ తరగతి ప్రశ్న పత్రాల లీకేజీలను నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి నిప్పంటించబోయే యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అడ్డుకోగా వారి మధ్య కొద్దిసేపు తోపులాట ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి చదువురాని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అసమర్థత వల్లే మొన్న టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రంతో పాటు పదో తరగతి తెలుగు, హిందీ పేపర్లు లీక్ అయ్యాయని అన్నారు. దీంతోపాటు ఉట్నూర్‌లో పదవ తరగతి జావాబు పత్రాలు మాయం కావడం బీఆర్ఎస్ ప్రభుత్వనీదే నిర్లక్ష్యమని అన్నారు. టీఎస్‌పీఎస్ పేపర్ లీక్‌లో కేటీఆర్ పీఏ తిరుపతిని అరెస్టు చేయకుండా విదేశాలకు పంపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదవ తరగతి పేపర్ లీకుకు కారణమైన వారిని వెంటనే సీబీఐతో ఎంక్వైరీ చేయించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సామ రూపేష్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, కపిల్, ఫైయిమ్, తాయర్, రాహుల్ పాల్గొన్నారు.

బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

- పరీక్ష పేపర్ల లీకేజీకు బండి కుట్ర



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జోగురామన్న మండిపడ్డారు. పదవ తరగతి ప్రశ్న పత్రాల లీకేజ్ వ్యవహారంలో బీజేపీ కార్యకర్త ప్రశాంత్ పాత్ర ఉందని సాక్ష్యాధారాలతో సహా బయటపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పదవ తరగతి పరీక్ష పేపర్ల లీకేజ్ కచ్చితంగా బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర అని, లీకేజ్‌కి పాల్పడిన ప్రశాంత్ బీజేపీ కార్యకర్తనా? కాదా, పార్టీ తరపున సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నాడా? లేదా అన్న ప్రశ్నకు బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ అయిన రెండు గంటల్లో 140 సార్లు బీజేపీ నేతలకు ప్రశాంత్ ఫోన్ చేశారన్నది సాక్ష్యాలతో సహా రుజువైందని పేర్కొన్నారు. ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, విదేశాల నుండి భారీగా వస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక కేంద్రం ఆడిస్తున్న ఆటలను ఇక్కడి బీజేపీ నాయకులు కోలాటాలు వేస్తున్నారని మండిపడ్డారు. గ్రూప్-1 పేపర్ లీకేజ్‌లోనూ కీలకంగా ఉన్న వ్యక్తి బీజేపీ కార్యకర్తేనని గుర్తు చేశారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేష్, ఆత్మ చైర్మన్ జిట్టా రమేష్, మార్కెట్ చైర్మన్ కుమ్ర రాజు, వైస్ ఎంపీపీ జంగు పటేల్, మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల, శివాజీ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టి బొమ్మను బుధవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. అంతకుముందు టెన్త్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేపర్స్ లీకేజీల వ్యవహారంలో బీజేపీ అసలు రంగు బయట పడిందన్నారు. పదవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ నిందితుడితో బండి సంజయ్ సహా బీజేపీ నాయకులకు ప్రత్యక్ష సంబంధాలున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం డైరెక్షన్‌లో ఇదంతా జరుగుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో అలజడి సృష్టించాలని చూస్తోందని అన్నారు. పథకం ప్రకారమే ప్రశ్నపత్రాలను లీక్ చేస్తున్నారని విమర్శించారు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టమని తేల్చి చెప్పారు. గతంలో ఎన్నడు కూడా తెలంగాణలో ఈ విధంగా పేపర్ లీకేజీలు ఘటనలు జరగలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బాసరలో ఉచిత హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని దత్త ఆలయం వద్ద గురువారం శ్రీ నరసింహ సరస్వతి సాయం దేవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచిత హెల్త్ క్యాంపులో అన్ని పరీక్షలు ఉచితంగా చేపడుతున్నామని, ప్రజలు ఈ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అడవి పంది దాడిలో గిరిజన రైతుకు గాయాలు

నవతెలంగాణ-ఉట్నూర్

పొలంలో పనులు చేస్తున్న గిరిజన రైతుపై అడవి పంది దాడి చేసిన ఘటన మండలంలోని కన్నాపూర్ గ్రామంలో జరిగింది. మడావి జలపతిరావ్ కుటుంబ సభ్యులతో బుధవారం వ్యవసాయ పనులు చేసేందుకు పొలానికి వెళ్లాడు. పనులు చేస్తుండగా అడవి పంది ఆయనపై దాడి చేసింది. తొడ భాగంలో విచక్షణరహితంగా దాడి చేయగా కేకలు వేశాడు. కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు రావడంతో పంది వెళ్లిపోయింది. గాయపడ్డ జలపతిరావ్‌ను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, గ్రామ సర్పంచ్ జుగాదిరావ్ ఆయనను పరామర్శించారు.

గౌడ సంఘం జిల్లా నూతన కార్యవర్గం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరుమల్‌గౌడ్, నాందేవ్‌గౌడ్, చంద్ర ప్రకాష్‌గౌడ్, అధ్యక్షులుగా రమేష్ చందర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా సుధాకర్ గౌడ్, జగదీష్ గౌడ్, నర్సాగౌడ్, గజానన్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, విట్టల్ గౌడ్, సంజీవ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా అంజన్‌గౌడ్, నారాయణగౌడ్, సంతోష్‌గౌడ్ ఎన్నికయ్యారు. సహకార్యదర్శులుగా భూమాగౌడ్, అనిల్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, గణేష్‌గౌడ్, శ్యామ్‌రాజ్‌గౌడ్, చరణ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, కోశాధికారిగా లక్ష్మీ నారాయణ్‌గౌడ్, సంజీవ్‌గౌడ్, అధికార ప్రతినిధులుగా అశోక్‌గౌడ్, ప్రచార కార్యదర్శులుగా భూపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌గౌడ్, దినేష్‌గౌడ్ పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లీకుల కేసుల్లో బండి సంజయ్‌ది కీలక పాత్ర



నవతెలంగాణ-ఖానాపూర్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీల కీలక పాత్రదారుడని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆరోపించారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బాదన్నం చెయ్యటానికి బీజేపీ ముఖ్య నాయకులు కుట్ర చేస్తున్నారనీ అన్నారు. బీజేపీ అనుచర గణాన్ని వాడుకుంటూ టీఎస్‌పీఎస్సీ, 10 వ తరగతి ప్రశ్న పత్రాలను లీకులు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఎన్ని నాటకాలు చెయ్యడానికి ప్రయత్నం చేసిన ప్రజలు త్వరలో బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలని నాశనం చెయ్యడానికి బీజేపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

రేపు మామిడిగూడలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' ను పురస్కరించుకొని ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మామిడిగూడ ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్ పాండే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత పాల్గొంటారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీపై బీజేపీ కుట్రలు మానుకోవాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం కుట్రపూరిత కక్షసాధింపు చర్యకు పాల్పడుతోందని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నిర్వహించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే రాహుల్ గాంధీపై కుట్ర పూరితంగా అనర్హత వేటు వేశారని తెలిపారు. వేటును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు వెంకట్‌రావ్, ఉత్తం, తులసీరాం పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆశా కార్యకర్తలకు డాక్టర్ రాజమణి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణులు సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశాలు ప్రయత్నం చేయాలన్నారు. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు. మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సదస్సులో హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్వైజర్లు సత్తవ్వ, చరణ్‌దాస్, ఏఎన్ఎంలు శ్యామక, సుశీల, నవనీత, ఫార్మాసిస్ట్ దినేష్ పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన రైతులు



నవతెలంగాణ-తాంసి

ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును బుదవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి గ్రామానికి చెందిన చనాక కొరట రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులు కలిసి భూములు కోల్పోయిన మాకు నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని కోరారు. రైతుల గోడును బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ మంత్రికి గత సంవత్సరం రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఎనిమిది లక్షల చొప్పున పరిహారం అందించడానికి ప్రభుత్వం ఒప్పుకోగా కొంత మంది రైతులకు పరిహారం అందించడం అందించామని జరిగింది ఇంక దాదాపు 70 శాతం రైతులకు పరిహారం అందలేదు అని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన మంత్రి త్వరలో రైతులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు గంగయ్య. గణేష్ క్రిష్ణ నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి వినోద్ ఉన్నారు.

108 వాహనాల తనిఖీ

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ఉన్న 108 వాహనం, 108 బైక్ అంబులెన్స్ వాహనాన్ని బుధవారం స్లిప్ కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల బ్రేకులు, క్లచ్లు, వాహన కండిషన్లను ఎప్పటికప్పుడు చూసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. 108 సేవలు ప్రజలకు అందించడంలో ముందుండాలని సూచించారు. ప్రజల వద్ద నుంచి ఫోన్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించాలని సూచించారు. జన్నారంలో 108 సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ కొండలరావు, వాహన సిబ్బంది ఈఎంటి కిషన్, పైలెట్ ట్రాఫిక్, ఎఫ్ఆర్ ఈఎస్టీ రవి పాల్గొన్నారు.

క్లారికల్ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ - రెబ్బెన



ఇంటర్నల్ పరీక్ష ద్వారా జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉద్యోగులకు బుధవారం ఏరియా జీఎం దేవేందర్ నియామక పత్రాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన వెబ్ కౌన్సెలింగ్‌లో బెల్లంపల్లి ఏరియాకు పోస్టింగ్ వచ్చిన 44 మంది ఉద్యోగుల్లో 43 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారికి జీఎం ఆఫీస్ ఆర్డర్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంకితభావంతో పనిచేసి సంస్థ ఉన్నతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, హెచ్‌ఓటు జీఎం కెహెచ్‌ఎన్ గుప్తా, డీజీఎం ఐఈడీ ఉజ్వల్‌కుమార్ బెహెర, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి జీకె కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంహెచ్‌డీ మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నస్పూర్

మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు. బుధవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 2వ తేదీన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. అధ్యక్షులు కడారి రమేష్ మాదిగ(చెన్నూర్), కార్యనిర్వాహక అధ్యక్షులు నాతరి కిరణ్ మాదిగ (బెల్లంపల్లి), రామంచ కుమార్ మాదిగ(మందమర్రి) తగురపు సత్తయ్య మాదిగ (లక్షట్ పేట్), ఉపాధ్యక్షులు తాండ్ర లింగయ్య మాదిగ (దండేపల్లి), అయిల్ల స్వామి మాదిగ (తాండూర్), రేణికుంట్ల పోషం మాదిగ (రామకృష్ణపూర్), జనంపల్లి బానేష్ మాదిగ (జైపూర్), అధికార ప్రతినిధులుగా పల్లె సమ్మయ్య మాదిగ (మందమర్రి), దుమ్మల్ల ఎల్లయ్య మాదిగ (జన్నారం), ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి అరుణ్ కుమార్(రామకృష్ణ పూర్), రామగిరి స్వామి మాదిగ (చెన్నూర్) ఆసంపల్లి శ్రీనివాస్ మాదిగ (కోటపల్లి), నప్పిడి నరేష్ మాదిగ (మందమర్రి), కార్యవర్గ సభ్యులుగా లింగంపల్లి బానుచందర్ మాదిగ (లక్షట్ పేట), సీహెచ్ మురళి మాదిగ (హాజీపూర్), జనంపల్లి ప్రవీణ్ మాదిగ(కోటపల్లి), చింతం నర్సయ్య మాదిగ (చెన్నూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. మాదిగల హక్కుల కోసం పోరాడాలని, మాదిగల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

బండి సంజయ్ దిష్టి బొమ్మతో శవయాత్ర



నవతెలంగాణ-కోటపల్లి

రాష్ట్రంలో పరీక్ష పాత్రలు లీక్ చేస్తూ నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతున్నదని దీనికి నిరసిస్తూ చెన్నూర్ నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం శవయాత్ర చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టి బొమ్మను పాడేపై చెన్నూర్ పట్టణం ఊరేగించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ కనుసన్నల్లోనే పేపర్ లీక్ వ్యవహారం నడుస్తోందని, ఢిల్లీ బీజేపీ నాయకులు చెబితే రాష్ట్రంలో బండి సంజయ్ పేపర్ లీక్ వ్యవహారం నడుపుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో బీజేపీ నాయకుల పప్పులు ఏమి ఉడకవని అన్నారు. ఎప్పుడు లేని విధంగా పేపర్ లీక్ ఎలా జరుగుతాయని అన్నారు. పరీక్ష పత్రాల లీక్ వ్యవహారం మొత్తం బీజేపీ నాయకులే చేస్తున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్ష పత్రాలు లీక్ చేసిన రాజశేఖర్ బీజేపీ సోషియల్ మీడియాలో ఆక్టివ్ వ్యక్తి అని అన్నారు. అందువల్లనే అతని ద్వారా బీజేపీ నాయకులు బండి సంజయ్ పరీక్ష పత్రాలు లీక్ చేశారని అన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణ ప్రజలు మోసపోరని అన్ని గమనిస్తున్నారని అన్నారు. తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. ఇకనైనా బీజేపీ తన వైఖరి మార్చుకొని తెలంగాణ రాష్ట్రంలో అల్లర్లు ఆపాలని లేకుంటే నాయకులకు తగిన గుణపాఠం రాష్ట్ర ప్రజలు చెబుతారని అన్నారు.

ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉచిత కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉస్మానియా మజీద్ ప్రాంతంలో విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు కుట్లు, అల్లికలు నేర్చుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడడానికి మంచి అవకాశమని, ఈ పని చేస్తున్న విజ్ఞాన్ సొసైటీని అభినందించారు. సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలను కుట్లు, అల్లికల్లో నిష్ణాతులను చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గణపతి, రవి, అజీమ్ పాల్గొన్నారు.

దుర్భాషలాడిన కైరిగూడ ప్రాజెక్టు ఇంజనీర్

నవతెలంగాణ - రెబ్బెన

కైరిగూడ ఓపెన్‌కాస్టు ఇంజనీర్‌గా పనిచేస్తున్న జీవీ రాజాజీ విధులు నిర్వర్తిస్తున్న కార్మికులను, తోటి అధికారులపై దుర్భాషలాడారని, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ జీఎంహెచ్ అధ్యక్షుడు సత్తయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పారిశ్రామిక అశాంతి నెలకొల్పే విధంగా ప్రవర్తిస్తున్న ప్రాజెక్టు ఇంజనీర్‌పై అనేక ఆరోపణలున్నాయన్నారు. ఇష్టం వచ్చినట్టు కార్మికులపై, తోటి అధికారులపై ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, కార్మికుల సమక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఊరకొండ తిరుపతి, ఏరియా ఉపాధ్యక్షుడు మారెపెల్లి అంబేద్కర్ పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుకి సన్మానం

నవతెలంగాణ-హాజీపూర్

ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహా సభల్లో నంనూర్ గ్రామానికి చెందిన దేవి పొచ్చన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా గుడిపేట, నంనూర్ గ్రామాల దళిత నాయకులు బుధవారం పొచ్చన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని రవీందర్, కల్లేపెల్లి రమేష్, ముడిమాడుగుల శ్రీనివాస్, కుర్రే అంజి, రాజారాం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టాలి

- బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేశ్



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిందేనని పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ప్రోటక్షన్ యూనియన్ (బీఎంఎస్) వర్కింగ్ ప్రసిడెంట్ పేరం రమేశ్ అన్నారు. ప్లాంట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిరంకుశ వైఖరికిని నిరసిస్తూ బుధవారం ప్లాంట్ కార్మికులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవర్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం మే నెలలో 25 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా డిప్యూటీ సీఎల్‌సీ హైదరాబాద్ సమక్షంలో ఇప్పటి వరకు నాలుగు దఫాలుగా సమావేశమైనా కేవలం 12 డిమాండ్ల పట్ల ఒప్పందం కుదిరిందని తెలిపారు. ప్రధానంగా నాల్గు డిమాండ్ల విషయమై సమావేశంలో వాయిదా వేయడంతో సమ్మె నోటీస్ ఇచ్చి సంవత్సర కాలం కావస్తున్నా పీఎంపీఎల్ కాంట్రాక్టర్ మేనేజ్మెంట్‌కు తొత్తుగా మారి కార్మికులకు అన్యాయం చేస్తున్నట్టు ఆరోపించారు. ఫ్యాక్టరీ చట్టాన్ని తుంగలో తొక్కి ఫ్యాక్టరీ యాక్ట్ అమలు చేయకుండా వాయిలేషన్ క్రియేట్ చేయడం జరుగుతుందని, ఈ విషయమై ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ నెహ్రూ నిజామాబాద్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. చిన్న చిన్న కారణాలతో కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడం, స్థానికులకు ఉద్యోగావకాశాలు ఇవ్వకుండా పీఎంపీఎల్, సింగరేణి సంస్థలోని కొంత మంది అధికారులు కుమ్మక్కై వారికి నచ్చిన వ్యక్తులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఫ్యాక్టరీలో ఉన్న ఉద్యోగాల ఖాళీలను స్థానికులకే ఇవ్వాలని, కక్ష సాధింపు చర్యలతో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీపీపీ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకే స్థానికంగా కాంట్రాక్టు పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్లాంట్ పరిధిలో మహిళల పట్ల జరుగుతున్న నిర్లక్ష్య దాడులను బీఎంఎస్ ఖండిస్తోందని, మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించకుంటే రాబోవు రోజుల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్లాంట్ అధ్యక్షులు చీనూరి రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, ఆర్గనైజింగ్ సెంక్రెటరీ బోడకుంట శ్రీధర్, వీనోద్ పాల్గొన్నారు.

'కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటాం'



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన గల మైదానంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని దీనికి నిదర్శనమన్నారు. కేవలం ఆసిఫాబాద్ మండలంలోని కళ్యాణలక్ష్మి 1406 మంది, పెన్షన్లు 4713 మంది, రైతుబంధు పథకం 11 వేల మంది, రైతు బీమా 168 మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. బీజేపీ నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని పక్కన ఉన్న మహారాష్ట్రలో సంక్షేమ పథకాల తీరు ఎంత దారుణంగా ఉందో చూడాలని హితవు పలికారు. ఇప్పటికే అడ్డగోలు ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్న బీజేపీ అధికారంలోకి వస్తే రైతుబంధు రైతు బీమాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు కూడా రద్దు అవుతాయని అన్నారు. బండి సంజయ్ గుండు మీద వెంట్రుకలు రావడం ఎంత నిజమో ఆ పార్టీ అధికారంలోకి రావడం కూడా అంతే నిజమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పాదయాత్రలో కనిపించాయని ఆ పార్టీ తమకు ప్రత్యామ్నాయం కాదన్నారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి పర్యటన జిల్లాలో ఉంటుందని దీనిలో భాగంగా పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం జిల్లా నుంచి ప్రారంభం అయ్యేలా ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇది ఎప్పటికి చరిత్రలో నిలిచిపోయేలా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యకర్తలకు కొంత స్తబ్ధంగా ఉన్నారని వారిని అన్ని విధాల కడుపులో పెట్టుకొని చూసుకుంటామని తెలిపారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా పేద కార్యకర్తలకు ఇల్లు మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తామన్నారు. 2004-2009 మధ్య కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పనిచేశానని అప్పుడు ఎరువుల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చేయాల్సి వస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడే పరిస్థితి లేదని అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని జిల్లా ఆవిర్భావంతో పాటు జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల వచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు వస్తే కాన్వాయ్ వచ్చేదని ప్రస్తుతం తామంత సాధారణ వ్యక్తుల్లా ప్రజల కోసం పనిచేస్తున్నామన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని అటవీశాఖ చెక్ పోస్ట్ నుండి ప్రేమల గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు జగ్గాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, నాయకులు అబ్దుల్లా పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు ప్రణాళిక వేసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికలు వేసుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం డైరెక్టర్లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పాల్గొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్, ఇందారం ఉపరితల గనులలో గనులలో ఓబి ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని, ఎంత ఎక్కువ ఓబి తీస్తే అంత ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికలు వేసుకుని ప్రణాళికల ప్రకారం ముందుకు వెళ్లాలని డైరెక్టర్లు సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో, ఇందారం ఉపరితల గనిలో ఓబి కాంట్రాక్టు కంపెనీ వారితో మాట్లాడి రక్షణతో కూడిన ఓబీ ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఉపరితల గని, ఇందారం ఉపరితల గనిలో రోజువారీ ఓబీ ఎంతవరకు తీస్తున్నారని జనరల్ మేనేజర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఓబీ మట్టి ఎంత ఎక్కువ తీస్తే అంత ఎక్కువ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అవకాశం ఉంటుందని, ఓబిని కూడా ప్రణాళికాబద్ధంగా తీయాలని డైరెక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమరెడ్డి, సీనియర్ ప్రోగ్రామర్(ఐటి) శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో చుట్టుపక్కల గల శివార్లలోని ఇనాం భూములలో అక్రమ వెంచర్లు వేసి పేద ప్రజలను మోసగిస్తూ విక్రయిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడడంతో డబ్బులు సంపాదించాలని దురాశతో ఇనామ్, బీడీపీపీ వ్యవసాయ భూములలో అక్రమ వెంచర్లు వేస్తూ ఫ్లాట్లుగా తీసి బాండ్ పేపర్లపై అమ్మకాలను కొనసాగిస్తున్నారన్నారు. వీరికి స్థానిక అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో వారికి మరింత అవకాశంగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు అక్రమవెంచర్లపై తగు చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆసిఫాబాద్, అంకుసాపూర్, ఎల్లారం సాలేగుడా, గోవింద్ పూర్, భాగ్యనగర్, గొడవెల్లి శివార్లలో ఈ అక్రమ దందాలు కొనసాగుతున్నాయని అన్నారు. కలెక్టర్ కార్యాలయం వెనకాలనే అక్రమ వెంచర్ల కొనసాగుతున్న నేటికీ స్థానిక తహసీల్దార్, పంచాయతీ అధికారులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. అక్రమ వెంచర్లపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నిఖిల్ నాయకులు తిరుపతి పాల్గొన్నారు.

మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి మద్దతు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి మద్దతుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సీఐటీయూ, ఐకేపీ వీఓఏల సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్-మతోన్మాద అనుకూల విధానాలను అమలు చేస్తుందని, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం ఛలో పార్లమెంట్ కార్యక్రమానికి మద్దతుగా కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, 4 లేబర్ కోడ్స్ రద్దు, విద్యుత్ సవరణ బిల్లు-2022 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చందేకర్ జ్యోతి, నాయకులు సునీత, సెల్వట్కర్ బుద్ధు, కీర్తి రామ, వేములవాడ రమేష్, అర్చన, కళ్యాణి, లక్ష్మి, కల్పన, జైవంత్, సరిత, శ్రీలక్ష్మి, పద్మ, శ్రీలత, రాధా, సుధీర్, శంకర్, భీంరావు, గణేష్ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ - బెజ్జూర్

అడవుల సంరక్షణ అందరి బాధ్యతని ఆదిలాబాద్ సీసీఎఫ్ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం బెజ్జూర్ రేంజ్ పరిధిలోని సిద్దాపూర్ బీటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో మొక్కలు పెంచాల్సిన బాధ్యత, అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఎలుకపెల్లి గ్రామంలోని నర్సరీని పరిశీలించి పార్కులేషన్ ట్యాంకును పరిశీలించారు. అడవుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అడవుల రక్షణ అడవుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తునికాకు రాయల్టీని ప్రభుత్వం విడుదల చేసిందని తునికాకు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట కొమురం భీం జిల్లా ఫారెస్ట్ డెవలప్మెంట్ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రీవాల్, కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ విజయ్‌కుమార్, ఎఫ్ఆర్ఓలు దయాకర్, వేణుగోపాల్, ఎఫ్ఎస్ఓలు శ్రీనివాస్, మల్లిఖార్జున్, ఎఫ్‌బీఓలు సంగదీప్, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

28న పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల 28న బాలభారతి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు బాలభారతి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్, కరస్పాండెంట్ ఖాజా వసీముద్దీన్, సొసైటీ సభ్యులు జి నాగేశ్వర్‌రావు, వినోద్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1963, ఏప్రిల్ 28న పాఠశాల ప్రారంభమైందని, ఈ 60 ఏళ్ల కాలంలో సుమారు పది వేల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదివి ఉన్నత విద్యను అభ్యసించి దేశ, విదేశాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించారనీ, ఇది తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. వీరందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు పాఠశాల ఆవరణలో నిర్వహించే ఈ సమ్మేళనానికి పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు, మాజీ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈర్ల సునీల్‌కుమార్, ఎండి అఫ్రోజ్‌అలీ, పాఠశాల హెచ్‌ఎం సువర్ణలత పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ - బెజ్జూర్

కొన్ని రోజులుగా మండలంలోని అంబగట్ట గ్రామంలో కోనేరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోనేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. గెలుపొందిన జట్లకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడాం సకారాం నగదు బహుమతులతో పాటు షీల్డును ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి సాధించిన బెజ్జూర్ జట్టుకు షీల్డుతో పాటు రూ.20 వేలు, ద్వితీయ బహుమతి సాధించిన అంబగట్ట జట్టుకు షీల్డుతో పాటు రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ శాసనసభ్యుడు, అన్నదాత కోనేరు కోనప్ప నియోజకవర్గ పేద ప్రజలకు అన్నం పెడుతూ విద్యను అందించడానికి సహకరిస్తున్నారని, వివాహాలకు చేయూతనిస్తూ సామాజిక కార్యక్రమాల్లో ముందుంటున్నారని తెలిపారు. యువతలో నూతన ఉత్తేజాన్ని నింపడానికి యువకుల కోరిక మేరకు క్రీడలు నిర్వహిస్తూ ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అంబగట్ట సర్పంచ్ తలాంటి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ జావిద్, ఎస్‌సీఆర్‌పీ పంద్రం భిక్షమయ్య పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించాలి : జీఎం సంజీవరెడ్డి



నవతెలంగాణ-నస్పూర్

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఎస్ఆర్‌పి-3, 3ఏ గనిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమావేశం జీఎం అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలను రక్షణతో కూడిన ఉత్పత్తి గురించి, కావాల్సిన యంత్రాలు, సాండ్ స్టవింగ్‌తో పాటు నిర్దేశించిన లక్ష్యాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏజెంట్ ఎస్ఆర్పి గ్రూప్ గోపాల్‌సింగ్, ఇన్‌చార్జి ఏరియా రక్షణ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డీజీఎం ఐఈడి చిరంజీవి, డీజీఎం సివిల్ శివరావు, ఎస్ఆర్పి గని డీజీఎం సంతోష్ కుమార్, ఎస్ఆర్పి గ్రూప్ ఇంజనీర్ సాంబశివరావు, ప్రోగ్రామర్(ఐటి) శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, పిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, జూనియర్ సర్వే ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామాజిక సేవే లక్ష్యం

నవతెలంగాణ-నార్నూర్



అన్ని వర్గాలకు సామాజిక సేవ చేయడమే మా లక్ష్యమని దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు. వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదార స్వభావన్నీ చాటుకునాడు. గాదిగూడ మండలంలోని పునాగూడ గ్రామానికి నీరు పేద కుటుంభానికి చెందిన పెందూర్ చిన్ను శకుంతల కుమారుడు పెందూర్ రాజు ఈనెల 10న జరిగే వివాహానికి ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ నాయక్ సహకారంతో గాదిగూడ మండల ఫౌండేషన్ సభ్యులు బుధవారం 150 కేజీ బియ్యం 15కేజీ కంది పప్పు 10 లీటర్ మంచి నూనె అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పూసం సురేష్, సలాం మధు, మెస్రం చిన్ను ముకుందరావు, మెస్రం జైతు, మెస్రం ఇంద్రు, కొడప కన్ను గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కేంద్రె విశాల్

నవతెలంగాణ-జైనూర్



గత కొన్నేండ్ల నుంచి బీజేపీలో పనిచేస్తూ బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి నివాసంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీజేపీ నాయకుడు కేంద్రె విశాల్ బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన విశాల్‌కు కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుండడంతో పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, సర్పంచ్ మడావి భీంరావు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌ని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు ఆందోళనకు దిగారు. అంబేద్కర్‌చౌక్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్‌కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సోమ రవి మాట్లాడుతూ ఎంపీని అర్ధరాత్రి నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో పోలీస్ శాఖ కీలుబొమ్మగా మారిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజు, సాయి నగేష్, రాకేష్, నిఖిల్, గణేష్ పాల్గొన్నారు.



నార్నూర్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో గాంధీచౌక్ వద్ద మండల నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేపర్ల లీక్‌కు బండి సంజయ్‌కు సంబంధం ఏంటని, కావాలనే బిజెపిపై రాష్ట్ర ప్రభుత్వం బురద జల్లుతోందని తెలిపారు. ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులకు పోలీసులు అరెస్ట్ చేశారు. ధర్నాలో నాయకులు తొడసం బందు, రాథోడ్ బిక్కు, దేవిదాస్, హన్మంతు, శ్రీకాంత్, రాంనివాష్ ఉన్నారు.

లక్ష్మణచాంద: బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బండి సంజయ్‌ని అర్ధరాత్రి అరెస్టు చేయడంతో నిరసనగా ప్రభుత్వం దిష్టి బొమ్మల దహనానికి పిలుపు నివ్వడంతో బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. మండల అధ్యక్షుడు మింగు అనిల్, ఉపాధ్యక్షులు గుడ్ల రంజిత్, ఓబిసి మోర్చా అధ్యక్షులు గంగాధర్, నాగుల రాజు, బూత్ అధ్యక్షుడు శంకర్, కుందేళ్ల హరీష్, రజినీకాంత్, ముత్యం అరెస్ట్ అయ్యారు.

బాసర : బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు సిద్ధమవుతున్న బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బిద్దుర్ రమేష్‌ను ఎస్సై మహేష్ అరెస్టు చేశారు.

దిలావర్‌పూర్ : బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు శైలేశ్వర్, కోడే ముత్యం, కదం రమేష్ పటేల్, కదం సాయినాథ్, అనిల్, బండారి సాయిరాం ఉన్నారు.

ఖానాపూర్ టౌన్ : బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బుదవారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్ పెంబి జడ్పీటీసీ జానూభాయి, నాయకులు మామిడాల సుధాకర్, రాము, అవుసుల ఆనంద్, ఆసం సాయికృష్ణ, గోపాల్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, నాయిని లక్ష్మన్ పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తా రోకో చేపట్టారు. ముఖ్య మంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ కుతరలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా సహ కోశాధికారి ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు జీవన్, టి.రమేష్, పోతన్న, ఉమేష్, సంగోళ్ల పోతన్న, ధర్మపురి శ్రీనివాస్, భూషణ్, రాములు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో బీజేపీ నాయకులు అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ ఆరోపించారు. బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడితో పాటు పలువురు నాయకులను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో బుధవారం ఉదయం పోలీసులు జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఆమెతో పాటు పలువురు నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కంది శ్రీనివాసరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసారు.

రెబ్బెన : మండలంలోని నేషనల్ హైవేపై బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పార్లమెంటు కోకన్వీనర్ కొలిపాక కిరణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బం చక్రపాణి, జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, జిల్లా నాయకులు మల్రాజ్ రాంబాబు, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలెం తిరుపతి, జగన్నాద ఓదెలు, చేకూరి నవీన్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మహేందర్‌గౌడ్, రెబ్బెన టౌన్ అధ్యక్షుడు చప్పిలేటి మల్లేషం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కుప్పరి మల్లేష్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు నాగేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పే రోజు వస్తుంది : రాథోడ్ రమేష్



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజాస్వామ్యంలో నిరంకుశ పాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని మాజీ ఎంపీ, బీజేపీ జిల్లా నాయకుడు రాథోడ్ రమేష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో ప్రెస్ మీట్ ఇచ్చేందుకు సిద్ధం అవగా ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరించి ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సరికాదని దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో పుస్తకాలు చదివానని పేర్కొన్నారని, ఒక ఎంపీని అరెస్ట్ చేయాలని ముందుగా నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారో తెలుసుకోవాలన్నారు. రాష్టంలో ఉద్యోగాలకై రాసిన పరీక్ష పత్రలతో పాటుగా టెన్త్ పరీక్షలు లీక్ అవుతున్న కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. అన్నింటిలో కేసీఆర్ ప్రభుత్వం హస్తముందని ఆరోపించారు. రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో వెళ్లిన కేసీఆర్ ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలకు డబ్బులు ఎర వేస్తున్నారని, ఈ డబ్బులన్ని రాష్ట్రంలో దోచుకున్న డబ్బులనేన్నారు. అరెస్టులతో బీజేపీని ఆపలేరని, పేపర్ లీకులతో, లిక్కర్ దందాలతో అవినీతి మయంలో కూరుకు పోయిన కేసీఆర్ పాలనను ప్రశ్నించినందుకు అరెస్ట్ చేయటం సరికాదన్నారు.

జగ్జీవన్‌రాం ఆశయ సాధనకు కృషి చేయాలి

- నివాళులర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డితో కలిసి పూలమాలు వేసి ఘన నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంతో పాటు అనంతరం కేంద్ర ప్రభుత్వంలో అనేక పదవులను చేపట్టిన బాబు జగ్జీవన్‌రాం దళితుల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన నేతల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి కోసం పాటు పడుతోందని, వారందరూ ఈ ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకున్నప్పుడే జగజ్జీవన్‌రాం ఆశయాలు నెరవేరతాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. డా.బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి ఎస్పీ ప్రవీణ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌టీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎస్పీ సీసీ వెంకట రమణ పాల్గొన్నారు.

అదిలాబాద్ టౌన్ : బాబు జగ్జీవన్‌రాం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యా, రాజకీయ వేత్త అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం ఆధికారికంగా నిర్వహించిన బాబు జగ్జీవన్‌రాం 116 వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం ఆవరణలో, జగ్జీవన్‌రాం చౌరస్తాలో ఏర్పాటు చేసి వేడుకలకు ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎస్సీ అభివద్ధి కార్యాలయ అవరణలో బాబు జగ్జివన్‌రాం, డా.బి.అర్.అంబేద్కర్, జ్యోతి బాపులే దంపతుల చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ అభివృద్ధి కార్యాలయం నుంచి జగ్జివన్ రామ్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించి చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుని జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, శ్రీజ, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమెందర్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్ పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో

మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జగ్జీవన్‌రాం 116వ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్‌తో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సామా రూపేష్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావ్, రాష్ట్ర కార్యదర్శి తోట కపిల పాల్గొన్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో విగ్రహానికి నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల సంతోష్, యస్ సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కుంటాల రమేష్, టిటియు జిల్లా అధ్యక్షుడు సోగుల సుదర్శన్, నాయకులు బామ్సేఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మెకానే, కోల్లూరివ శంకర్, కత్రి ఉన్నారు. బాబు జగ్జీవన్‌రాం జయంతిని పరిష్కరించుకొని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసినిరెడ్డి తన నివాసంలో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పిరంచారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు గటిక క్రాంతి కుమార్, గన్నోజి విజయ్, కాంతారావు, నరేష్ తౌకల, అశాంత్, భాగ్యలక్ష్మి, కాంత, సరిత, ముఖీం, ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో

బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి నాయకులు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లూరి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండీ రఫీక్, త్రిమెన్ కమిటీ సభ్యులు గంగసరపు ఓమన్నా, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పతిహార ప్రభాకర్, మండల అధ్యక్షుడు అల్లూరి సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల సుభాష్, జిల్లా రైతు నాయకులు మామిళ్ళ బుచ్చన్న పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో

బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, పలు శాఖలకు కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలందించిన మహనీయుడు జగ్జీవన్‌రాం అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు లాలామున్న, జోగు రవి, నగేష్, ఆధినాథ్, రఘుపతి, చిలుకూరి జ్యోతిరెడ్డి, సోమ రవి, దినేష్ మటోలియా, భీంసేన్‌రెడ్డి, రాష్ట్ర పాల్, ధోని జ్యోతి, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు. బీజేపీ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురిని టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకురావడంతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లోనే బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ నాయకులు రమణ, సంతోష్, మహేందర్, సుధాకర్‌గౌడ్ ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో..

బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డిపో మేనేజర్ కల్పన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

గుడిహత్నూర్ : పీడిత, దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్‌రాం అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వివిధ పార్టీల, ప్రజాసంఘాల, కులసంఘాల నాయకులు అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బస్టాండ్‌లోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు లర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కన్వీనర్ కరాడ్ బ్రహ్మానంద్, మాజీ ఎంపిటీసీ కొల్లూరి వినోద్, ఎంఆర్పీఎస్ నాయకులు బడుగు గంగన్న, సుధాకర్, ప్రేంరాజ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు బాబు జగ్జీవన్‌రాం చేసిన ఉద్యమాలు నేటికీ స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీపీ కనక తుకారం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు, పెద్ద మాదిగ లింగంపల్లి గంగన్న, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ షేకావత్ దీపక్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు రాంనివాస్, రాజేందర్, నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు దశరథ్, రజక సంఘం మండల అధ్యక్షులు గజానంద్, నాయకులు రాజన్న, నర్సింగ్, నర్సయ్య, ముత్తన్న, అయూబ్ పాల్గొన్నారు.

ఖానాపూర్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలు బుధవారం మండల కేంద్రంలోనీ విశ్రాంతి భవనంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ నాయక్, మండల శాఖ అధ్యక్షులు నెహ్రూ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకులు దావత్ రాజేశ్వర్, జన్నారపు శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్రె గంగాధర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు నవీన్, మాజీ అధ్యక్షులు రాసమల్ల అశోక్, లంబాడ కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ గోవింద్‌నాయక్, రాజేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపాన గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొర్వ శ్యామ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, బిద్దుర్ రమేష్, పద్మారావు పాల్గొన్నారు.

ఇచ్చోడ : దేశ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ వెంకటేష్, అధ్యక్షులు కొత్తూరు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు రేణిగుంట శివకుమార్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, కోశాధికారి నంది లక్ష్మణ్, జల్లి దుర్గయ్య, కార్యదర్శులు మచ్చ జనార్దన్, దుబ్బాక చందు, మచ్చ నగేష్, ఆడిట్ కమిటీ మెంబర్స్ మెడపట్ల వెంకటేష్, మీడియా ఇన్‌చార్జి చిట్టి రవి పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జివన్‌రాం 116వ జయంతిని పురస్కరించుకుని బుధవారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యా సాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు పొలం సత్యనారాయణ, జాడి శ్రీనివాస్, పార్వతి విజయ, మున్సిపల్ మేనేజర్ కె.నాగరాజు, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

జైనూర్ : షెడ్యూల్డ్ కులాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ బుధవారం జగ్జీవన్‌రాం 116వ జయంతిని పురస్కరించుకుని ఆయనచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ మొహాలే దత్త, బీఆర్ఎస్ నాయకులు జెన్నావార్ పవన్, బీఎస్‌పీ నియోజకవర్గం ప్రధాన కారదర్శి దండగుల మహేష్, విజయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్ పాల్గొన్నారు.

జన్నారం : డా. బాబు జాగ్జీవన్ రామ్ జయంతిని మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్ ఆధ్వర్యంలో, అలాగే మండల కేంద్రములోని అంబేద్కర్ భవన్‌లో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో వేరువేరుగా, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, దళిత సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ పాల్గొన్నారు.

ఉట్నూర్ : దళితుల అభ్యున్నతికి కషి చేసిన బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి బజార్‌లో ఉన్న జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పి చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొజ్జు, బాపురావ్, బిరుదుల లాజర్, సాతరి రాజు, ఆశన్న కుటికెల, అశోక్, చంద్రయ్య, కాంతారావు, బొంత ఆశారెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, ప్రకాష్, బాణోత్ రామారావు, శ్రీరామ్ నాయక్, చంద్రకాంత్, శంకర్, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు : మండల కేంద్రంతో పాటు సుంకిడి బరంపూర్ గ్రామాలలో తోపాటు బ్లూ భీమ్ యూత్ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుక లను బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు. జయంతి వేడుకలలో సర్పంచులు మహేందర్ యాదవ్, భాగీరథబాయి, రాంబాయి, ఎంపీటీసీ చంటి పాల్గొన్నారు.

భీమారం : బాబు జగ్జీవన్ రామ్ జీతం నేటి సమాజానికి ఆదర్శనీయమని దళిత నాయకుడు జలంపల్లి తిరుపతి పేర్కొన్నారు. బుధవారం జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దళిత పీడిత అణగారిన వర్గాల అభ్యున్నతికి కషి చేశారని గుర్తు చేశారు. కాంట్రాక్టు పనుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించడం కోసం ఎంతగానో కృషి చేసిన మహెూన్నత నాయకుడి సేవలు, నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఆయన జయంతి సందర్భంగా జాతికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన అడుగు జాడల్లో నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అక్కపాక శేఖర్, జలంపెల్లి నాగరాజు, సకినారపు సమ్మయ్య, అక్కపాక చింటూ, జలంపెల్లి సన్నీ, సాగర్. అభి భీమ్ పాల్గొన్నారు.



గుడిహత్నూర్‌లో...



జన్నారంలో...



ఆదిలాబాద్ టౌన్‌లో...